క్లుప్తంగా

పరామర్శ



వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

విడపనకల్లు: మండలంలోని హంచనహాల్ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంకటరెడ్డి(54) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి శుక్రవారం స్థానిక నాయకులు భీంరావు, కేశన్న, మస్తాన్ వన్నూరుస్వామి తదితరులతో కలసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు పార్టీ అండగా ఉంటుదని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ హనుమంతు, మాజీ సర్పంచు కరణం భీంరెడ్డి, నాయకులు హంపయ్య, అశోక్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, మద్రెడ్డి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలు పాటించాలి

కూడేరు: ఆరోగ్య సూత్రాలు పాటిస్తే సుఖ ప్రసవం పొందవచ్చని మండల వైద్యాధికరిణి సౌమ్య రెడ్డి సూచించారు. శుక్రవారం కూడేరులోని పీహెచ్‌సీలో గర్భిణులకు వైద్య శిబిరం నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి గర్భిణులు తరలివచ్చారు. వారికి ఆమె వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.మానసిక ఒత్తిడికి గురికావద్దని , పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాస్పత్రిలో ప్రసవం సురక్షితన్నారు.కార్యక్రమంలో సీహెచ్‌ఓ వరలక్ష్మి, సూపర్ వైజర్ రవీంద్ర, ల్యాబ్ టెక్నిషియన్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



లక్ష్మీనృసింహున్ని దర్శించుకున్న కళాకారులు

ఉరవకొండ: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నోహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ధర్మప్రచార వారోత్సవాలు అట్టహాసంగా సాగుతున్నాయి. శుక్రవారం ఈఓ విజయ్ కుమార్, అర్చకులు ద్వారకానాథచార్యులు, బాలాజీ స్వామిల ఆధ్వర్యంలో స్వామికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉరవకొండకు చెందిన లలితా మాస్టర్ బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.


దళితులపై వివక్ష చూపితే చర్యలు



మాట్లాడుతున్న సీఐ యుగంధర్

కణేకల్లు: దళితుల పట్ల వివక్ష చూపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాయదుర్గం రూరల్ సీఐ యుగంధర్ హెచ్చరించారు. మండలంలోని బెణికల్లు గ్రామంలో ఈ నెల 27 నుండి గజగౌరి ఉత్సవాలు ప్రారంభం కానున్న క్రమంలో అగ్రవర్ణాలు, దళితుల మధ్య వివాదం మొదలైంది. తమను ఉత్సవాల్లో పాలుపంచుకోకుండా చూస్తున్నారంటూ కొంత మంది దళితులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో సీఐ యుగంధర్, తహసీల్దార్ రజాక్‌వలి, ఎస్ఐ దుగ్గిరెడ్డిలు గ్రామంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు నచ్చచెప్పారు. దళితుల పట్ల వివక్షచూపకుండా పండుగ చేసుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, పీఈటీ, ఉపాధ్యాయులు

వజ్రకరూరు: మండలంలోని చిన్నహోతురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఖోఖోపోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం పాఠశా లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం షాహీన్, పీడీ ప్రభాకర్, ఉపాధ్యాయులు అభినందించారు. హెచ్‌ఎం, పీడీ మాట్లాడుతూ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి కేహెచ్‌ఓ పోటీలకు విద్యార్థులు జ్యోతిరామ్, పెన్నయ్య, గంగాధర్, రాజేష్, చందన, అనిత, భార్గవి, మౌనిక ఎంపికయ్యారన్నారు. ఈనెల 26 నుంచి గుంటూరు జిల్లా నరసరావుపేటలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారన్నారు.

సీఎం జగన్‌కు అండగా నిలవాలి

- 'వై ఏపీ నీడ్స్ జగన్'లో ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



రాయదుర్గం మండలం బీఎన్ హళ్లలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి



కూడేరు మండలం మరుట్లలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

రాయదుర్గం రూరల్: 'రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పాటుపడే మంచి లక్షణాలున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. పిల్లనిచ్చిన మామతో పాటు ఓటు వేసి ముఖ్యమంత్రిని చేసిన ప్రజలను వంచించిన ఘనాపాటి చంద్రబాబు. మనల్ని పాలించేవాడు మంచివాడా? ముంచేవాడా? అని ప్రజలే నిర్ణయించుకోవాలి' అని ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి చించారు. మండలంలోని బీఎన్ హళ్లిలో 'ఏపీకీ జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మాధవరెడ్డి, మండల కన్వీనర్ హొన్నే మల్లికార్జునతో కలసి ఆయన సచివాలయంలో సంక్షేమ బోర్డు ప్రారంభించారు. పార్టీ జెండా ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన అంటే ఎన్నో ప్రజాసంక్షేమ పథకాలు గుర్తుకువస్తాయన్నారు. తండ్రి బాటలోనే ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం దేశంలో ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచనలతో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు 2014 ఎన్నికల్లో 610 హామీలులి, ఒక్కటికూడా అమలు చేయకుండా ప్రజలను వంచించాడన్నారు. మాట ఇచ్చి నిలబెట్టుకునే వ్యక్తి కావాలా? మాయమాటలతో మోసగించే వ్యక్తి కావాలా? ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. కార్యక్రమంలో రాయంపల్లి రామాంజనేయులు, డీలర్లు తిప్పేస్వామి, రామప్ప మండల సచివాలయాల కన్వీనర్ మురహరి, తాళ్లకెరె వీరభద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ భీమన్న, శ్యాంసుందర్ రెడ్డి, రాయంపల్లి అంజి, మలకాపురం నాగరాజు, గోపాల్ , జుంజురాంపల్లి రుద్రముని, కొల్లప్ప, ఆవులదట్ల వెంకటేశ్ నాయక్, ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు మళ్లీ అవకాశమివ్వండి

కూడేరు: సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ అవకాశమివ్వాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని మరుట్ల-2లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ పాలనలో ప్రజాధనాన్ని ఆ పార్టీ నేతలు అడ్డగోలుగా దోచేశారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక పేదల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. ప్రభుత్వం మేలు చేసింది కాబట్టే ధైర్యంగా ఇంటింటికీ వెళ్తున్నామన్నారు. మరుట్ల సచివాలయ పరిధిలో రూ.45 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. అనంతరం సంక్షేమానికి అందించిన, అభివృద్ధి పేరిట ఖర్చు చేసిన వివరాలను తెలిపే బోర్డును సచివాలయం వద్ద ఆయన ఆవిష్కరించారు.తర్వాత పార్టీ ఎగరవేశారు.అనంతరం ఇంటింటికి వెళ్లి టీడీపీ పాలనకు, వైఎస్సార్ సీపీ పాలనకు మధ్య వ్యత్యాసాన్ని గమనించాలని సూచించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ అధికారమివ్వాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య, ఎంపీపీ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు తుప్పటి అశ్విని, వైస్ ఎంపీపీ దేవ, మండల కో ఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి, ఎంపీటీసీ సభ్యుడు రమేష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు వసంత, పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు నీలకంఠారెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు హేమలత, మండల కార్యదర్శి వెంకటేశులు, వాటర్ షెడ్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, పార్టీ నేతలు శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, పరమేశ్వరరెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



రాయదుర్గంలోని 11వ సచివాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్, పార్టీ నాయకులు



కళ్యాణదుర్గంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించిన వైఎస్సార్‌సీపీ నాయకులు



శెట్టూరు మండలం అయ్యగార్లపల్లిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరవేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ

హామీలు నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్ దే

రాయదుర్గం: ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కిందని రాయదుర్గం మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. శుక్రవారం ఏపీకీ జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని పట్టణంలోని 11వ వార్డు సచివాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు ఐనాపురం మంజు, శారదమ్మ ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం పట్టణ కన్వీనర్ అరవ శివప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్‌పర్సన్ మాట్లాడారు.. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు శ్రీనివాస్‌యాదవ్, వలీబాష, ఏపీ హౌసింగ్ డైరెక్టర్ శ్రీనివాసులు, పార్టీ నాయకుడు పొరాళ్ల శివ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్‌చార్జులు, మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: బడుగు, బలహీన వర్గాల పార్టీ వైఎస్సార్‌సీపీ అని మున్సిపల్ వైస్ చైర్మెన్ జయం ఫణి అన్నారు. స్థానిక కుమ్మరవీధి, గరీబ్ కాలనీలలో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయం ఫణి మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వైఎస్సార్‌సీపీ తోడుగా ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యుడు అఫ్జల్, మాజీ కన్వీనర్ తిరుమల వెంకటేశులు, కౌన్సిలర్లు పరమేశ్వరప్ప, లక్ష్మన్న, మహాలక్ష్మి, సచివాలయాల కన్వీనర్ అర్చన, సీనియర్ నాయకులు సుధీర్, బాలా సోము, జోసెఫ్ కిశోర్, మెప్మా పట్టణాధ్యక్షురాలు హేమ, వక్ఫ్ బోర్డు సభ్యుడు షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని గుండిగానిపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ బసవరాజు, సర్పంచ్ సూజాతమ్మ, నాయకులు రిటైర్డ్ విఆర్వో క్రిష్టారెడ్డి, పాలబండ్ల చంద్రశేకర్ రెడ్డి, నజీర్ , జిన్నా మల్లి, నాగభూషణ, నాగిరెడ్డి, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలోని అయ్యగార్లపల్లిలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామరావు, ఎంపీటీసీ పవిత్ర, సర్పంచ్‌లు గంగన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండలంలోని అప్పిలేపల్లిలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సర్పంచ్ అతావుల్లా, ఎంపీటీసీ కెంచమ్మ, ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, నాయకులు పాల్గొన్నారు.

ఉరవకొండ: మండలంలోని చిన్నమూస్టురు గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వైఎస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, పార్టీ రూరల్ కన్వీనర్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సుంకన్న, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్, గోవిందు, పెన్నహోబిలం మాజీ చైర్మన్ అశోక్, ఆమిద్యాల రాజేష్, మండల సమన్వయకర్త, ఓబన్న, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని చీకలగురికిలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి ఎస్సీసెల్ జిల్లా నాయకుడు సుంకన్న, బీసీ సెల్ నాయకుడు కురుబ గిరిబాబు, ఎంపీటీసీ కొత్తపల్లి సురేఖ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని బండూరు సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రామాంజనేయులు,నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంసీహెచ్ రాజ్‌కుమార్ సర్పంచ్‌లు రాధిక, తిప్పేస్వామి, ఎంపీటీసీ హనుమేష్ తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: మండలంలోని 43ఉడేగోళం గ్రామంలో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, స్థానిక నాయకులు వేమన, గోపాల్, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, మండల అగ్రిబోర్డు చైర్మన్ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలోని అంకంపల్లి గ్రామంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈఓఆర్డీ మాదవరెడ్డి, సర్పంచ్ రుద్రానంద, ఎంపీటీసీ ప్రభావతి, వాల్మీకి కార్పొకార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, పార్టీ జిల్లా కమిటీ నాయకులు శ్రీనివాసరెడ్డి, పార్టీ యూత్ జనరల్ సెక్రటరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం (గుమ్మఘట్ట): గుమ్మఘట్ట మండలంలోని కలుగోడు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి పంచాయతీ కార్యదర్శి శ్వేతపద్మిని, బేలోడు సర్పంచ్ ఉమేష్ రెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



మాజీ ఎమ్మెల్యే విశ్వ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన వడ్డెర కుటుంబాలు



ప్రణయ్ సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన వన్నూర్‌స్వామి

ఉరవకొండ: ఉరవకొండ, బూదగవి గ్రామాలకు చెందిన టీడీపీ సానుభూతిపరులైన 30 వడ్డెర కుటుంబాలు బూదగవి గ్రామ నాయకుడు వడ్డే భీమేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికి విశ్వ కుండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. విశ్వ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలుగా ఉన్న బీసీలకు అన్నీ విధాల న్యాయం చేసింది సీఎం వైఎస్ జగన్ ఒక్కరే అన్నారు. గతంలో ఏపార్టీ ఇవ్వని విధంగా వడ్డెర్లకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి చట్టసభల్లో కూర్చోబెట్టిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో ముఖ్యమైన వడ్డెర సంఘం నాయకులు ఉరవకొండకు చెందిన చిరంజీవి, ప్రసాద్, నాగరాజు, అమరేష్, హరి, బూదగవికు చెందిన వడ్డే మోహన్, కుమారస్వామి, గురుస్వామి, ఎర్రిస్వామి, చంటి, చిరంజీవి, రామాంజినమ్మ, ధనలక్ష్మి తదితరులున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండలసమన్వయకర్త ఓబన్న, విడపనకల్లు జెడ్పీటీసీ హనమంతు, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్‌లు పాల్గొన్నారు. అలాగే ఉరవకొండ పట్టణానికి చెందిన టీడీపీ నాయకుడు జి వన్నూర్‌స్వామి శుక్రవారం పార్టీ యుజవన విభాగం జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు ఓబుళమ్మ, ఎంపీటీసీ ఈడిగప్రసాద్, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు, బ్యాళ్ళ ప్రసాద్, పచ్చి రవి, వడ్లసలీం పాల్గొన్నారు.

పైపులైన్ ధ్వంసం.. ముగ్గురిపై ఫిర్యాదు

కణేకల్లు: మండలంలోని జక్కలవడికి గ్రామంలో యర్రగుంట గ్రామానికి చెందిన దాసప్ప పొలం హద్దు దాటి రోడ్డు వరకూ జేసీబీతో దౌర్జన్యంగా చదును చేయడంతో తాగునీటి పైప్‌లైన్ ధ్వంసమైంది. ఫలితంగా నీరంతా వృథావుతూ గ్రామంలో తాగునీటి సమస్య నెలకొంది. వివరాల్లోకెళ్లితే... తాగునీటి సౌకర్యార్థం 20 ఏళ్ల క్రితం గ్రామ శివారులో యర్రగుంట రోడ్డున బోరు వేశారు. అక్కడి నుంచి ఊళ్లోకి రోడ్డుకు ఆనుకొని తాగునీటి పైప్‌లైన్‌ను వేశారు. కాగా దాసప్ప అనే వ్యక్తి పొలాన్ని జేసీబీతో చదును చేస్తూ... రోడ్డుదాకా వచ్చాడు. విషయం తెలుసుకున్న సర్పంచు శారదమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకుడు హనుమంతరెడ్డి, స్థానికులు అక్కడికెళ్లి రోడ్డు అంచు వరకు నీ పొలం లేదని.. కొంత స్థలం వదిలేసి పొలం చదును చేసుకోమని చెప్పారు. ఐతే ఏ మాత్రం లెక్క చేయని దాసప్ప, అతని భార్య వసంతమ్మ, కుమారుడు దినేష్ జేసీబీతో దౌర్జన్యంగా రోడ్డు వరకూ చదును చేశారు. దీంతో ఆరు చోట్ల పైప్‌లైన్ పగిలిపోయింది. ఎక్కడికక్కడే నీరంతా వృథా అవుతూ ట్యాంకు వరకూ వెళ్లడం లేదు. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య నెలకొంది. దాసప్ప అతని కుటుంబ సభ్యులు తాగునీటి పైప్‌లైన్‌ను డామేజ్ చేశారని కార్యదర్శి గీతమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యదర్శి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దుగ్గిరెడ్డి తెలిపారు.



పైప్‌లైనులో నీరు లీకవుతున్న దృశ్యం

పారదర్శకంగా కులగణన

కుందుర్పి: కులగణనను పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, ఏపీఎం హుసేన్ సూచించారు.శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి కులగణనపై సమీక్ష నిర్వహించారు.కులగణన ద్వారా అన్ని వర్గాల అభ్యున్నతికి బాటలు వేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందన్నారు.

కులగణన సర్వే చరిత్రాత్మకం

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



రాయదుర్గం: సామాజిక సాధికారతకు పెద్దపీట వేస్తున్న సీఎం వైఎస్ జగన్ మరో చరిత్రాత్మక నిర్ణయానికి శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కొనియాడారు. వందేళ్ల క్రితం ఎప్పుడో బ్రిటిష్ పరిపాలనలో చేపట్టిన సమగ్ర కులగణన సర్వే ప్రక్రియ తిరిగి ప్రారంభించడం జగన్ గొప్పతనానికి నిదర్శనమన్నారు. శుక్రవారం 'సాక్షి' తో ఆయన మాట్లాడారు. 1872లో మొదటిసారి కులగణన చేపట్టారన్నారు. 1921 వరకు ప్రతి పదేళ్లకోసారి ఈ ప్రక్రియ కొనసాగిందన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు అటకెక్కించడంతో ముందకు సాగలేక పోయిందన్నారు. కుల విభజనపై దీర్ఘకాలంగా పోరాటాలు చేస్తున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యాడన్నారు. ఈ కారణంగా రిజర్వేషన్లు, ప్రభుత్వ పథకాల అమలులో ఎన్నో ఉప కులాలకు అన్యాయం జరుగుతోందన్నారు. ఆ లోటును తీర్చేలా సీఎం జగన్ గొప్ప సాహసోపేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ నెల 27 నుంచి డిసెంబర్ 10 వరకూ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ద్వారా కులగణన వివరాలు సేకరించేలా మార్గదర్శకాలు జారీ చేయడం హర్షణీయమన్నారు. 2024లో సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సంక్షిప్త సమాచారం

గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

ఉరవకొండ: స్థానిక శివరామిరెడ్డి కాలనీలోని అంబేద్కర్ ఎస్సీ గురుకులంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. క్యాంపును జిల్లా గురుకులాల డీసీఓ మురళీకృష్ణ, మేజర్ పంచాయతీ ఈఓ గౌస్‌సాహెబ్, మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి పర్యవేక్షించారు. ఈసందర్భంగా డీసీఓ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 557 మంది చదువుతున్నారన్నారు. కేవలం 13 మంది విద్యార్థినులు సాధారణ జలుబు, దగ్గుతో ఇబ్బంది పడుతున్నారన్నారు. వారికి వైద్య పరీక్షలు చేయించి, మందులు పంపిణీ చేశామన్నారు. విద్యార్థినులకు ఉరవకొండ వైద్యాధికారిణి డాక్టర్ వినీత వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

కంబదూరు: మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఏటీఎల్ నారాయణస్వామి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జోగిని కాలనీలో ఆర్డీటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో చైల్డ్‌లైన్, ఆర్డీటీ సిబ్బంది ఆదినారాయణ, సూర్యనారాయణ, భాగ్యానందస్వామి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతిలక్ష్మి, సెక్టార్ టీం లీడర్లు పాల్గొన్నారు.

3న గుంటూరులో వ్యవసాయ సదస్సు

కళ్యాణదుర్గం రూరల్: అగ్రిటెక్ వ్యవసాయ సదస్సు 2023- వచ్చే డిసెంబర్ 3 నుంచి 5 వరకూ గుంటూరులోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాగణంలో నిర్వహిస్తునట్లు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ రాధాకుమారి శుక్రవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా సదస్సును నిర్వహిస్తోందన్నారు. సదస్సులో రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన తోపాటు ఆధునిక యంత్ర పరికరాలు, వ్యవసాయ ఎగుమతుల గురించి అవగాహన కల్పిస్తారన్నారు. ఆసక్తి ఉన్న రైతులు, వ్యవసాయ అనుసంధ రంగాల ప్రతినిధులు, విద్యార్థులు సదస్సుకు హాజరు కావాలన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



పోటీలకు ఎంపికైన ఆశాబేగంతో హెచ్‌ఎం,పీడీలు

కంబదూరు: మండలంలోని నూతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆశాబేగం అనే విద్యార్థి జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్‌రెడ్డి, పీడీలు చిత్రా ఓబులేసు, సంజీవరాయుడు శుక్రవారం తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఆశాబేగం ఇటీవల గుంటూరులో జరిగిన అండర్-14 రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరచడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. త్వరలో చతీస్గఢ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఆశబేగం పాల్గొంటుందన్నారు. ఎంపికైన ఆశాబేగంను హెచ్‌ఎం, పీడీలతో పాటు ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మారుతి అభినందించారు.

నేడు వాహనాల వేలం

కంబదూరు: మద్యం అక్రమ రవాణా కేసుల్లో పట్టుబడిన నాలుగు ద్విచక్ర వాహనాలను శనివారం వేలం వేయనున్నట్లు సెబ్ సీఐ మొహిద్దీన్‌బాషా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు స్థానిక సెబ్ స్టేషన్ ఆవరణలో వేలం నిర్వహిస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు రూ.3,000 డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలన్నారు.

శెట్టూరు: మద్యం కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో సెబ్ అధికారుల ఆధ్వర్యంలో వేలం వేయనున్నట్లు ఎస్ఐ రాంభూపాల్ శనివారం తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ముందుగా రూ.3 వేలు చెల్లించాలన్నారు.

రేపటి నుంచి సంకల్ప యాత్ర

కూడేరు: మండలంలో ఈ నెల 26 నుంచి చేపట్టే వికసిత భారత్ సంకల్ప యాత్రను మండల కమిటీ అధికారులు, గ్రామ కమిటీ అధికారులు జయప్రదం చేద్దామని తహసీల్దార్ శేషారెడ్డి, ఎంపీడీఓ ఎంకే బాషా సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర నిర్వహిణపై మండల స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న పథకాల్లో అర్హులు లబ్ధి పొందకపోతే, అటువంటి వారికి లబ్ధి జరిగేలా చూడాలన్నారు. 26న గొటుకూరు, కమ్మూరు పంచాయతీల్లో, 27న అరవకూరు, కూడేరులో, 28న తిమ్మాపురం,"పి.నారాయణపురం, 29న చోళసముద్రం, కొర్రకోడు, 30న జల్లిపల్లి, ఉదిరిపికొండ, డిశంబర్ 1న మరుట్ల, కలగళ్ల, 2న ఇప్పేరు, ముద్దలాపురం పంచాయతీల్లో కార్యక్రమం ఉంటుందన్నారు.

స్త్రీ హింస నిర్మూలనపై ర్యాలీ

కూడేరు: ఆర్డీటీ ఆధ్వర్యంలో శుక్రవారం కూడేరులో అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. స్త్రీ హింస నిర్మూలనకు పోరాడుదామని అధికారులు పిలుపు నిచ్చారు.

బెళుగుప్ప: మండల కేంద్రంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీహింస నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. ఏటీఎల్ సురేంద్ర, కేజీబీవీ ఎస్ఓ నాగరత్న, ఆర్‌డీటీ సీఓలు దుర్గాప్రసాద్, చెన్నరాయుడు, హెచ్‌ఎం వెంకటప్రసాద్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సమ్మె జయప్రదం చేయండి

రాయదుర్గం రూరల్: అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 8 నుంచి అన్ని ప్రాజెక్టుల పరిధిలో చేపట్టే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతల కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ సమావేశ భవనంలో రాయదుర్గం ప్రాజెక్ట్ వర్కర్ల సమావేశం నిర్వహించారు. సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

కళ్యాణదుర్గం రూరల్: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ నియంత్రణ నివారణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం రైడ్స్ సంస్థ కార్యాలయ ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు జిల్లా స్థాయిలోని ముగ్గుల పోటీల్లో పాల్గొంటారు. కార్యక్రమంలో రైడ్స్ సంస్థ మేనేజర్ మహేష్, ఎంఈఎ కిరణ్, ఏఎన్ఎంలు వరలక్ష్మి, నీలవతి, పద్మ, నాగమణి, అనూష పాలొన్నారు.

కులగణన సర్వే పక్కాగా చేయాలి

రాయదుర్గం(గుమ్మఘట్ట): కులగణన సర్వే పకడ్బందీగా చేయాలని నోడల్ ఆఫీసర్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి మహమ్మద్ రఫీ సూచించారు. గుమ్మఘట్ట మండల కేంద్రంలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 10వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ ఇంటింటికి వెళ్ళి సర్వే నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహమూర్తి, డిప్యూటీ తహసీల్దార్ రఘు, ఈఓఆర్డీ సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా కలశ ప్రతిష్ట



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

వజ్రకరూరు: మండలంలోని గూళ్యపాళ్యం పెద్దమ్మ దేవాలయంలో శుక్రవారం కలశ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి హాజరై ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. సర్పంచు కురుబలక్ష్మయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

కుందుర్పి: సీజనల్ వ్యాధులు రాకుండా సిబ్బంది గ్రామాల్లో ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని వైద్యాధికారిణి అనూష, ఎంపీడీఓ లక్ష్మీనరసింహ సూచించారు.శుక్రవారం సీజనల్ వ్యాధుల నివారణ,ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ, ఈ-కేవైసీ నమోదు తదితర అంశాలపై వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.